1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 18 డిసెంబర్ 2023 | www.navatelangana.com

వేతనాలు పెంచాలని మున్సిపల్ కార్మికుల నిరసన



నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

వేతనాలు పెంచాలని కోరుతూ ఆదివారం మున్సిపల్ కార్మికులు నారాయణఖేడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ చిరంజీవి మాట్లాడుతూ మున్సిపల్‌లో పని చేస్తున్న 82 మంది కార్మికుల్లో ఇద్దరికి మాత్రమే వేతనాలు పెంచి మిగతా 80 మందికి వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, మేనేజర్ స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ మూడు రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు సాయిలు కుమార్ నారాయణ సిద్ధమ్మ చంద్రకళ శకుంతల రవి సాయిలు పవన్ రాజు యేసు తదితరులు పాల్గొన్నారు.

చిట్కుల్‌లో ఘనంగా మల్లికార్జున స్వామి జాతర



నవతెలంగాణ - పటాన్ చెరు

పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఆదివారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. జాతర మహెూత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్న రాములు యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ ఎన్నికలెప్పుడో !

- నాలుగేళ్లుగా కొనసాగింపు
- నవంబర్ 30తో ముగిసిన పదవీ కాలం
- మళ్లీ డిసెంబర్ 30 వరకు పొడిగింపు
- కొత్త ప్రభుత్వంలోనైనా ఎన్నికలు జరిపేరా
- నత్తనడకన మన ఊరు-మన బడి పనులు
- విద్యా బోధన, మధ్యాహ్న భోజన పథకం
- స్కూళ్ల పర్యవేక్షణ పట్టని ఇంచార్జీ ఎస్ఎంసీలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పేరెంట్స్, విద్యావంతుల భాగస్వామ్యం పెంచడం ద్వారా ప్రభుత్వ స్కూళ్ల నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. ప్రతి రెండేళ్లకోసారి ఎన్నికల జరిపి కమిటీ చైర్మన్, సభ్యుల్ని ఎన్నుకోవాల్సిన ప్రక్రియ నాలుగేళ్లుగా సాగట్లేదు. ఇంచార్జీలతోనే నెట్టుకొస్తున్నారు. గత ప్రభుత్వంలో ఒకటికి రెండుసార్లు పదవీ కాలాన్ని పొడగించడం తప్ప ఎన్నికలు జరపలేదు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఎస్ఎంసీలకు ఎన్నికలు జరుపుతారా అనేది చూడాలి. ఎస్ఎంసీలు నిర్వీర్యం కావడం వల్ల ప్రభుత్వ స్కూల్స్‌లో పర్యవేక్షణ లోపించింది. పాఠశాలల అభివృద్ధి కోసం చేపట్టిన మన ఊరు-మన బడి పనులు నత్తనడకన సాగాయి. మధ్యాహ్న భోజనం, అల్పాహారం పథకాలు కూడా మొక్కుబడిగా అమలైనా పర్యవేక్షించట్లేదు.

ఎస్ఎంసీల పాత్ర కీలకం

రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం 2009లోని సెక్షన్లు 21,22 కింద స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల గురించి పేర్కొనబడింది. ఎస్-21,(1) సెక్షన్ 2లోని క్లాజ్ (ఎన్)లోని సబ్‌క్లాజ్ (4)లో పేర్కొన్న విధంగా ప్రతినిధులు, తల్లిదండ్రులు, పిల్లల సంరక్షకులతో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ కమిటీలో నాలుగింట మూడువంతుల మంది తల్లిదండ్రులు, సంరక్షకులుండాలి. వీరిలో ఆయా తరగతుల్లో నమోదైన పిల్లల తల్లిదండ్రుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలుండాలి. ఆ కమిటీలో 50 శాతం మంది మహిళలుండాలి. ఈ కమిటీలు పాఠశాల పనిని పర్యవేక్షించాలి, పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసి అమలు కోసం సిఫార్సు చేయాలి. ప్రభుత్వం, స్థానిక అధికారం, ఇతర రూపాల్లో వచ్చిన నిధుల్ని సక్రమంగా వినియోగించడానికి పర్యవేక్షించాలి. ఇంతటి ప్రాధాన్యత కల్గిన ఎస్ఎంసీలకు ప్రతి రెండేళ్లకోసారి ఎన్నికలు జరిపి ఎన్నుకోవాలి. గత ప్రభుత్వంలో 2019 నవంబర్ 30 ఎన్నికలు జరిపారు. అప్పట్లో ఎన్నుకోబడిన కమిటీలే ప్రస్తుతం కూడా పని చేస్తున్నాయి. ఎన్నికలు జరిగాక రెండేళ్ల పదవీ కాలం ముగియగానే ఎన్నికలు జరపకుండా పదవీ కాలాన్ని పొడగించారు. 2023 నవంబర్ 30తో ఆ గడువు కూడా ముగియడంతో తిరిగి డిసెంబర్ 30 వరకు గడువును పొడగిస్తూ పాఠశాల విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గడువు కూడా పూర్తి కావస్తున్నందున ఇప్పుడైనా ఎస్ఎంసీలకు ఎన్నికలు జరపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పర్యవేక్షణ గాలికి

ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి 3161ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో 1262, సిద్దిపేట జిల్లాలో 976, మెదక్ జిల్లాలో 923 స్కూల్స్ ఉన్నాయి. మూడు లక్షల మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కమిటీ చైర్మన్,

జిల్లా	స్కూల్స్
సంగారెడ్డి	1262
సిద్దిపేట	976
మెదక్	923
మొత్తం	3161

కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు సమన్వయంతో పనిచేయాలి. కమిటీల పదవీ కాలం ముగియడంతో వాళ్లెవ్వరూ పట్టించుకోవడం లేదు. దీంతో పర్యవేక్షణ గాలికి వదిలేసినట్లైంది. స్కూల్స్‌లో విద్యా బోధన, మౌళిక సదుపాయాల కల్పన, అభివృద్ధి, మధ్యాహ్న భోజనం, అల్పాహారం పథకాల అమలు వంటి అంశాలపై పర్యవేక్షణ లేకుండా పోయింది. గత ప్రభుత్వం చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం కింద ఉమ్మడి జిల్లాలో రెండు వేల స్కూల్స్‌లో మౌలిక సదుపాయాలకు సంబంధించి 12 రకాల పనుల్ని మంజూరు చేశారు. అందుకు కావాల్సిన నిధులు మంజూరయ్యాయి. రెండేళ్ల కాలంలో పనుల్ని 40 శాతం కూడా పూర్తి చేయలేదు. అన్ని స్కూల్స్‌లో మధ్యాహ్నన భోజన పథకం, అల్పాహారం అందించే పథకాలు అమలవుతున్నాయి.

వీటిని పర్యవేక్షించకపోవడంతో నాణ్యతలేని భోజనం పెడుతున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యా క్యాలెండర్‌ను అమలు చేయాలి. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నా పాఠ్యాంశాల బోధన పూర్తవ్వలేదు. ప్రత్యేక తరగతులు బోధించడం, స్టడీ అవర్స్ నిర్వహించడం వంటి విషయాల్లో అశ్రద్ధ కొనసాగుతుంది.

డిసెంబర్ 30 వరకు గడువు: వెంకటేశ్వర్లు, సంగారెడ్డి జిల్లా విద్యాధికారి

2023 డిసెంబర్ 30 వరకు ఎస్ఎంసీల పదవీ కాలం పొడిగించిన గడువు తీరుద్ది. ఆ తర్వాత ప్రభుత్వం ఆదేశాల మేరకు నడుచుకోవాలి. 2019 నవంబర్ 30 ప్రస్తుతం ఉన్న కమిటీలకు ఎన్నికలు జరిగాయి. రెండేళ్ల పదవి కాలం ముగిశాక తిరిగి ఎన్నికలు జరగలేదు. అప్పటి నుంచి పదవి కాలాన్ని పొడగిస్తూ వచ్చారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన పట్లోళ్ల సంజీవ రెడ్డికి మైనారిటీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో సన్మాన సభ ఏర్పాటు చేశారు. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డబ్బు చప్పులతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో హిందువులు, ముస్లింలు కలిసిమెలిసి ఉంటారన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ లోన్లు బ్యాంకుల ద్వారా ఇప్పిస్తామని తెలిపారు. మైనారిటీలను అన్ని విధాలా తమ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మైనార్టీ స్కూళ్లలో ఉపాధ్యాయుల నియామకాలు చేయిస్తామన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని షాదీఖానాకు మరమ్మతులు చేయించి పేద ముస్లింలు వివాహ శుభ కార్యాలు చేసుకునే రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ సర్పంచ్ అప్పారావు షట్కర్. శ్రీనివాస్, రషీద్, తయర్, మైనుద్దీన్, ముంతాజ్, సుబ్బు, రషీద్, వాజీద్, నజీర్, కాన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆశీస్సులతో ప్రజలు సల్లంగా ఉండాలి



నవ తెలంగాణ - పటాన్ చెరు

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సల్లంగా ఉండాలని నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం తన స్వగ్రామం చిట్కుల్‌లో మాజీ సర్పంచ్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్లన్నస్వామి జాతరకు ఆయన హాజరయ్యారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు గ్రామస్తుల మధ్య ఐక్యత వెల్లివిరుస్తుందని తెలిపారు. ఉత్సవాలను, జాతరలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. మలన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణ,మురళి, రాజ్ కుమార్, నర్సింగ్ యాదవ్, నాయకులు చాకలి వెంకటేశ్,గోపాల్,శ్రీను,శ్రీశైలం, గ్రామ పెద్దలు,ప్రజలు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణ





నవతెలంగాణ చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండలం రాందాస్ గూడలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... రామదాసు గూడలో ఆదివారం పోచమ్మకు బోనాలు తీసే కార్యక్రమం నిర్వహించారు. పోచమ్మ గుడి పక్కకే కాంగ్రెస్ పార్టీ జెండా ఉండటంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. బీఆర్ఎస్ సర్పంచ్ అంకం యాదగిరితో పాటు టీఆర్ఎస్ వర్గానికి, కాంగ్రెస్ పార్టీ సభ్యులకు జెండా విషయంలో గొడవ జరిగి ఇరువురు ఒకరికొకరు కొట్టుకున్నారు. చికిత్స నిమిత్తం నర్సాపూర్ హాస్పిటల్‌కు గాండ్ల పండరి, సత్యనారాయణ, ఈశ్వర్, వీరేందర్, భూమేష్‌లను తరలించారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రావడంతో బీఆర్ఎస్ నాయకులు కావాలని చిన్న విషయాలను పెద్దదిగా చేసి ఘర్షణకు దిగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులను వివరణ కోరగా ఇంకా ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

అక్కారంలో సన్‌పరివార్ బాధితుల ఆందోళన



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

కొండ నాలుకకు దారం వేస్తే ఉన్న నాలుక ఊడినంత పనైంది ఈ సామెత గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో వెతుకు రవీందర్ స్థాపించిన మెతుకు ఫౌండేషన్ సన్ పరివార్ సంస్థకు సరిగ్గా సరిపోతుంది. తక్కువ సమయంలో కోట్లు సంపాదించాలని అత్యాశ చివరికి అతని ప్రాణాలకే ముప్పుగా మారింది. ప్రభుత్వ టీచర్ ఉద్యోగం చేస్తూ 2018లో అధిక డబ్బులు సంపాదించాలని అత్యాశతో మెతుకు ఫౌండేషన్‌తోపాటు ఏడు సంస్థలను స్థాపించాడు. సుమారు ఈ సంస్థలో 30 నుంచి 40 వేల మంది వ్యక్తులతో లక్ష నుండి కోటి రూపాయల వరకు ఇన్వెస్ట్ చేయించాడు. అతని మాటలు నమ్మిన జనాలు అతని వద్ద రూ.158 కోట్లు పెట్టుబడులుగా పెట్టారు. అతి తక్కువ సమయంలో వందల కోట్లు వారి వద్ద నుండి పెట్టుబడులు పెట్టించారు. వారి 3 నెలల తర్వాత వారి అకౌంట్ లలో డబ్బులు వేయక పోవడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. దీంతో అతని విచారించి ఇవన్నీ బూటకపు సంస్థలని కేసు నమోదు చేసి జైలుకు పంపారు. ప్రస్తుతం ఈ సమస్య ఈడీ చేతుల్లోకి వెళ్లినట్లు సమాచారం. ఇదిలా ఉండగా సంస్థ అధినేత మెతుకు రవీందర్ వారం రోజులుగా అనారోగ్యానికి గురయ్యారు. అతన్ని కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో చేరిపించారు చికిత్స పొందుతూ మెతుకు రవీందర్ గుండెపోటుతో శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామం గజ్వేల్ మండలం అక్కారం గ్రామానికి ఆదివారం సాయంత్రం తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న గజ్వేల్, జగదేవపూర్, కొండపాక, ములుగు, మార్కుక్, వర్గల్, తూప్రాన్, యాదాద్రి భువనగిరి ప్రాంతాల వందలాదిమంది బాధితులు అక్కడికి చేరుకున్నారు. మాకు న్యాయం జరిగే వరకు, మా డబ్బులు మాకు తిరిగి ఇచ్చే వరకు మృతదేహాన్ని కదలనివ్వమని ఆందోళన చేపట్టారు. మృతుని భార్య హేమలత ఎంత వేడుకున్నా. డబ్బులు వారికి కావాలని మొండికేశారు. 5 ఏళ్లుగా ఆర్థికంగా మేము ఇబ్బందులు పడుతున్నామని వాదించారు. పోలీసుల జోక్యంతో గొడవ సర్దుమనిగింది. బందోబస్తు నడుమ అంత్యక్రియలో నిర్వహించారు.

ఆర్‌బీసీ ఇటుక బట్టీ ప్రారంభం

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండలంలోని మాధ్వారాండ ఆర్‌బీసీ ఇటుక బట్టీని ఆదివారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రవికుమార్, మలిశెట్టి యాదవ్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీ రంగాన్ని అగ్రగామిగా నిలుపుతాం





ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

నవ తెలంగాణ - సిద్దిపేట

వ్యవసాయం, ఉపాధి రంగం, పరిశ్రమలు, ఐటీ రంగాన్ని అగ్రగామిగా నిలపడానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఆదివారం హైదరాబాద్ నుంచి ఆయన నియోజకవర్గానికి వెళ్తున్న క్రమంలో సిద్దిపేటలోని రంగధాంపల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు మేలుగా ఉన్నాయనుకుంటే వాటిని కొనసాగిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో తాము చెప్పిన 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆటో కార్మికులకు తమ ప్రభుత్వం సంపూర్ణంగా అండగా ఉంటుందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు విఫలం

హరీశ్‌రావు వస్తున్నాడంటే పోలీసులు ఎక్కడికి అక్కడ ట్రాఫిక్‌ను ఆపేసేవారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వస్తున్నాడంటే కనీసం వాహనాలను ఆపడం లేదు. దీంతో కాంగ్రెస్ నాయకుడి కారును లారీ ఢీ కొట్టింది' అని కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. రంగధాంపల్లి చౌరస్తాకు మంత్రి వాహనం చేరుకోగానే పక్కనుంచి లారీలు వెళ్తుండగా ఓ కాంగ్రెస్ నాయకునికి చెందిన కారును వెనకాల లారీ ఢీకొట్టింది. కారుకు కొంత డ్యామేజీ జరిగింది. కాంగ్రెస్ నాయకులు లారీ డ్రైవర్‌ను తిడుతుండగా పోలీసులు వారించారు. కాంగ్రెస్ నాయకులు పోలీసులను నిలదీశారు. గతంలో హరీశ్‌రావు వస్తుంటే ట్రాఫిక్‌ను ఎక్కడికి అక్కడే నిలిపే వారని, తమ మంత్రి శ్రీధర్ బాబు వస్తుంటే వాహనాలను ఎందుకు ఆపడం లేదని నిలదీశారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఇలా చేయకూడదని పోలీసులకు సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయి

శ్రీధర్ బాబు వచ్చిన సందర్భంగా తొగుట మండలానికి చెందిన ఓ వ్యక్తి తమ కుమారునికి కాలి శరీరానికి గాయాలు అయ్యాయని, తమకుమారుని ఆదుకోవాలని శ్రీధర్ బాబును వేడుకున్నారు. సీఎం రిలీఫ్ పండ్ కోసం దరఖాస్తు చేస్తే ఆర్థికంగా ఆదుకుంటామని, ఇక్కడే మీకు తెలిసిన నాయకులకు దరఖాస్తు ఇవ్వాలని ఆ వ్యక్తికి మంత్రి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడూరి శ్రీనివాస్, గాడి పల్లి శ్రీనివాస్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్, బొమ్మల యాదగిరి, రఘు వర్ధన్ రెడ్డి, సతీష్, షాబుద్దీన్, నరేష్, శ్రీనివాస్ గౌడ్, సీత బాలు, రామచంద్రం, దేవులపల్లి యాదగిరి, మీసం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి





నవతెలంగాణ జోగిపేట



అందోల్ జోగుపేట మున్సిపల్ పరిధిలోని వ్యాపారులకు ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృతజ్ఞతలు తెలిపారు. జోగిపేట పట్టణంలోని వ్యాపారులు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చినందున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి దుకాణానికి వెళ్లి వ్యాపారులను కలిశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ను ప్రతి ఒక్కరూ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. వ్యాపారులంతా ఆయనకు ఘన స్వాగతం పలికారు. వ్యాపారులకు అండగా ఉంటానని వారికి హామీని ఇచ్చారు. స్థానిక బసవేశ్వర విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మిహీర హెూమ్స్ వెంచర్ కు శంకుస్థాపన చేసిన మంత్రి

మున్సిపల్ పరిధిలోని భారత్ పెట్రోల్ పంపు పక్కన నూతనంగా నిర్మిస్తున్న మిహీర హెూమ్స్ వెంచర్ పూజా కార్యక్రమాలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంచర్ ప్రోపరేటర్ సురోత్తం రెడ్డి శాలువా పూలమాలతో సన్మానించి, మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో జోగిపేట మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, డి. శంకర్, రంగ సురేష్, హరికృష్ణ గౌడ్, కే.నాగరాజు, దుర్గేష్, చందర్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ గౌడ్, డి. వెంకటేశం, శ్రీనివాస్ గౌడ్, హనుమాన్లు, శరత్ బాబు, కృష్ణ, రామకృష్ణ, మధు, శ్రీనివాస్, శివ, రాజశేఖర్, రాజు, సతీష్, అలీ అబ్బాస్, గోహేర్, కాజా, మల్లేశం, సందీప్ గౌడ్, డి. శేఖర్, ప్రేమ్ కుమార్, చోటు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన రాహుల్

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దామోదర రాజనర్సింహను తెలంగాణ పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాహుల్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. నాల్గో తరగతి ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

గీతంలో అంతర్జాతీయ సదస్సు

- ఫిబ్రవరి 16, 17 తేదీలలో సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు

నవతెలంగాణ - పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో 'పర్యావరణ, సమాజం, పరిపాలనలో (ఈఎస్జీ) సమకాలీన సమస్యలు' అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 16, 17 తేదీలలో నిర్వహించనున్నట్టు శనివారం వెల్లడించారు. ఈఎస్జీ ప్రాముఖ్యత, పర్యావరణం, సమాజం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం గురించి అవగాహన పెంచడం ఈ సదస్సు లక్ష్యమన్నారు. ఈ ఎస్జీలోని తాజా ధోరణులు, ఉత్తమ విధానాల గురించి పరిశ్రమ నాయకులు, పరిశోధకులు, విధాన రూపకర్తల నుంచి తెలుసుకునే ఒక ప్రత్యేక అవకాశాన్ని ఈ సదస్సు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలు, నిబంధనలు, కార్పొరేట్ పద్ధతులు, పెట్టుబడి వ్యూహాలు, వాటాదారులకు అనుగుణంగా ఈఎస్జీకి సంబంధించిన అనేక విస్తృత అంశాలను ఈ సదస్సులో చర్చిస్తారని చెప్పారు. ఈఎసీ విధానాలను అమలు చేయడంలో సవాళ్లు, అవకాశాలతో పాటు, సాంకేతికత పాత్ర, ఈఎస్జీ విధానాలు, నిబంధనలలో అభివృద్ధి చెందుతున్న ధోరణుల గురించి ప్రధాన వక్తలు చర్చిస్తారని తెలిపారు. ఈ అంతర్జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొనాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ను అభ్యర్థించామని, యునైటెడ్ కింగ్డమ్ లోని యూనివర్సిటీ ఫర్ ది క్రియేటివ్ ఆర్ట్స్ బిజినెస్ ఇన్నోవేషన్ ప్రొఫెసర్ డాక్టర్ సిండి మిల్మాన్ కీలకోపన్యాసం చేస్తారన్నారు.నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు, పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలు, స్థిరత్వంతో పాటు ఈఎసీ పట్ల ఆసక్తి ఉన్నవారు ఈ సదస్సులో పాల్గొనవచ్చని తెలిపారు. పరిశ్రమ నాయకులతో అనుసంధానం కావడానికి, విజయవంతమైన ఈఎస్జీ అమలు వ్యూహాలపై అంతర్దృష్టులను పొందేందుకు, ఈఎసీ సవాళ్లకు పరిష్కారాలను అన్వేషించడానికి సదస్యులకు అవకాశం లభిస్తుందన్నారు.ఈ సదస్సులో పాల్గొనేవారు విస్తృత చర్చలలో పాల్గొనడంతో పాటు పరిశోధనా పత్రాలను కూడా సమర్పించే అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎంపిక చేసిన పత్రాలను మేనేజ్మెంట్ జర్నల్లో ప్రచురించే వీలుందన్నారు.పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసిన పరిశోధక పత్రాలను 2024 జనవరి 20వ తేదీలోగా సమర్పించాలని స్పష్టీకరించారు. ఈ సదస్సులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు 2024 జనవరి 31 లోగా తను పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.తొలుత వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ప్రాతిపదికన గీతం హై దరాబాద్ ప్రాంగణంలో వసతిని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పేర్ల నమోదు, పత్ర సమర్పణ, బస తదితర వివరాల కోసం డాక్టర్ గుత్తి ఆర్.కె.ప్రసాద్ 95429 78515లో సంప్రదించాలని, లేదా %తీస్రట్‌ఉఏస్రఖఎ.వంబ% కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

నృత్య ప్రదర్శనలో జోగిపేట విద్యార్థుల ప్రతిభ

- నక్షత్ర స్ఫూర్తి అకాడమీని అభినందించిన మాజీ ఎంపీ వేణుగోపాలచారి
- విద్యార్థినులకు మెమొంటోలు, సర్టిఫికేట్లు అందజేసిన సినీ నటుడు సమీర్

నవతెలంగాణ జోగిపేట

జోగిపేటలోని నక్షత్ర స్ఫూర్తి నృత్య అకాడమీ విద్యార్థులు భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలో చక్కటి ప్రతిభ కనబరిచారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని సరసత్వ పరిషత్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సీనినటుడు చంద్రమోహన్ స్మారకార్థం చిదంబరం నటరాజ కళా నిలయం ఆధ్వర్యంలో ఝమ్మందినాదం- సయ్యంది పాదం కార్యక్రమం నిర్వహించారు. వివిధ నృత్య అకాడమీలకు చెందిన నృత్య విద్యార్థినులు భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ నృత్య ప్రదర్శనలో జోగిపేట నక్షత్ర స్ఫూర్తి నృత్య అకాడమీ విద్యార్థినులు చక్కటి ప్రతిభ కనబరిచారు. కార్యక్రమానికి ముఖ్య అత్యిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ వేణుగోపాలచారి, సీనినటుడు సమీర్‌ల చేతుల మీదుగా విద్యార్థినులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన చిదంబర అకాడమీ నిర్వాహకురాలు మంజుల, నక్షత్ర స్ఫూర్తి అకాడమీ నిర్వాహకురాలు గీతాయజ్ఞశ్రీలను ప్రత్యేకంగా అభినందించారు. అధునిక యుగంలో కంప్యూటర్ పరిజానం, విదేశీ సంస్కృతికి ఆకర్షితులవుతున్న తరుణంలో నృత్యా అకాడమీలను నెలకొల్పి మన సంప్రదాయ నృత్యాల వైపు ఆకర్షితులుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్న వారికి అభినందనలన్నారు. మన దేశ సంప్రదాయ నృత్యా కళను ప్రోత్సహించేందుకు తాము ఎప్పుడు ముందుంటామన్నారు. భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు నేర్పించడంతో విద్యార్థినులకు క్రమశిక్షణ పెరగడంతో పాటు దేశ భక్తి, సమాజం పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. మానసిక, శారీరక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ ఆకాడమీలకు చెందిన కళాబృందాలు పాల్గొన్నారు.



ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

- పదిమంది పెన్షనర్లకు సన్మానం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బోడేపల్లి శంకరప్ప ఆధ్వర్యంలో ఆదివారం పెన్షనర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎండి షర్ఫుద్దీన్, అంబటి విశ్వనాథం, వి.కాశినాథ్, అధ్యక్షులు బోడపల్లి శంకరప్ప, పాషా మియాను, బషీరుద్దీన్, చంద్రమౌళిని, ప్రధాన కార్యదర్శి పండరి, ఎం.శివ, రాజయ్య, చింత జనార్ధన్, ఎం.తుల్జాయ, అశోక్ కుమార్ తదితర పెన్షనర్లను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. కార్యదర్శి పండరి, సభ్యులు చికుర్తి అంబయ్య, అశోక్ కుమార్, చంద్రమౌళి, నాగారం పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణులకు వైద్య సేవలు విస్తరించాలి

- జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్



నవతెలంగాణ-జిన్నారం

గ్రామీణులకు వైద్య సేవలు విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో ఆదివారం స్థానికంగా అమీన్పూర్ అరణ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోకి నేటి ఆధునికపరమైన వైద్య సేవలను మరింత విస్తృత స్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వైద్యరంగం గుర్తించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామీణ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అమీన్పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఊట్ల సర్పంచ్ ఆంజనేయులు, మంగపేట నరేందర్ జిన్నారం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గోకర్ శ్రీధర్ గౌడ్, గొర్ల శ్రీనివాస్ యాదవ్, ఏర్పుల లింగం ,కోఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ నాయకులు మంద రమేష్, గాండ్ల శ్రీనివాస్, అనిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అరణ్య హాస్పిటల్ వైద్య బృందం, జిన్నారం పరిసర గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకు పిల్లల పండగ

- జిల్లా నలుమూలల నుంచి విద్యార్థుల హాజరు
- వివిధ కళారూపాల విద్యార్థులతో కళకళలాడిన ఆదర్శ విద్యాలయం
- ప్రతి విద్యార్థిలో ఓ కళ దాగి ఉంటుందన్న సబ్ రిజిస్టార్ రాజేష్ కుమార్





















నవతెలంగాణ-జహీరాబాద్

పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పిల్లల పండగ ఎంతో దోహదపడుతుందని సబ్ రిజిస్టార్ రాజేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో ఆదివారం జహీరాబాద్ పిల్లల పండగ కార్యక్రమం నిర్వహించారు. వివిధ క్రీడలు, నృత్యాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి కన్వీనర్ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. సభ్యులు డాక్టర్ శివ బాబు, బి.రామచంద్ర, మహిపాల్, అశోక్ సిర్సి, డాక్టర్ శేషు డాక్టర్, సురేష్ కుల్కర్ని, వివిధ పాఠశాలల నిర్వాహకులు గౌతం, శ్రీశైలం, బెజగం రాజేశ్వర్, గ్రీన్ మర్చంట్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కలవ చంద్రశేఖర్, అన్నవరపు నాగేశ్వరరావు, హైదరాబాద్కు చెందిన వివిధ రంగాల్లో నిపుణులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎలాంటి లాభార్జన లేకుండా కేవలం విద్యార్థులను ఉత్తేజపరిచేందుకు సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. రామేశ్వరంలో అబ్దుల్ కలాం తండ్రి తన కొడుకులు పడవల తయారీకి ప్రోత్సహించకుంటే ఆయన భారతదేశానికే పెద్ద శాస్త్రవేత్తగా తయారయ్యేవాడు కాదన్నారు. ప్రతి విద్యార్థుల్లో ఏదో నైపుణ్యత ఉంటుందన్నారు. ఆ నైపుణ్యతను గుర్తించి ప్రోత్సహిస్తే ఖచ్చితంగా దేశస్థాయిలో చరిత్ర సృష్టిస్తారన్నారు. విద్యావ్యవస్థలో మూస పద్ధతికి భిన్నంగా పిల్లల్లో ఉండే సహజ సామర్థ్యాలను గుర్తించి, ప్రోత్సహించి పరిపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు ఒక వేదికగా జహీరాబాద్ పిల్లల పండుగ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రకృతిలో గడిపేందుకు, ఊహాశక్తి విలసిల్లేందుకు, శారీరక మానసిక దారుఢ్యం వృద్ధి చెందేందుకు ఇలాంటి పిల్లల పండుగలు దోహదం చేస్తాయన్నారు. జహీరాబాద్ ప్రాంత విద్యారంగంలో ఇలాంటి సంప్రదాయం బలంగా వేళ్లూనుకునేందుకు ఈ పండుగల ద్వారా శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కృషి చేస్తున్నదన్నారు. 76 స్కూల్స్ నుండి 3 వేల మంది విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు. విద్యార్థులకు చిత్రలేఖనం, కథారచన, కథచెప్పడం, మట్టితో బొమ్మలు, ప్రకృతి చిత్రీకరణ, రైమ్స్, ఏకపాత్రాభినయం, ఫాన్సీ డ్రెస్, శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, చెత్తతో ఆర్టికల్స్ తయారీ, స్పెల్-బి, జానపద గేయాలు, సంగీతం, ఉపన్యాసం వంటి పలు ఈవెంట్స్ లో సబ్-జూనియర్స్ (5వ తరగతి లోపు), జూనియర్స్(6,7తరగతులు), సీనియర్స్(8,9,10 తరగతులు) కేటగిరీల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పండుగ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పాల్గొన్నవారందరికీ సర్టిఫికెట్, ప్రతి ఈవెంట్‌లో మొదటి 5 స్థానాలలో నిల్చిన ఐదుగురికి అప్రిషియేషన్ సర్టిఫికెట్స్‌తో పాటు మెమొంటోలు అందజేశారు. వివిధ రంగాలలో నిపుణులు, రచయితలు, రచయిత్రులు, కార్టూనిస్టులు పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రముఖ విద్యావేత్త వాడ్రేవు చినవీరభద్రుడు, బాలల రచయిత వి.ఆర్.శర్మ సాక్షి దినపత్రిక చీఫ్ కార్టూనిస్ట్ అన్వర్, రచయిత్రి అమరవాది నీరజ, హైదరాబాద్‌కు చెందిన పలు విద్యావేత్తలు హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ బి.రాంచందర్, కార్యదర్శి డా.కె.శివబాబు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అశోక్ సిరిసి, రామచంద్రయ్య టీచర్, నర్సింలు, శ్వేత, శ్రీనివాస్, పూలమ్మ శేఖర్, మైపాల్, అన్నవరపు నాగేశ్వరరావు, సయ్యద్, రేచల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వారందరికీ, నిర్వహణకు పాఠశాల ప్రాంగణాన్ని కేటాయించిన ఆదర్శ విద్యాలయ యాజమాన్యానికి, వివిధ రంగాల్లో సేవలు అందించిన ఉపాధ్యాయులకు డాక్టర్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అలరించిన హిందూ పాఠశాల మ్యాజిక్

హిందూస్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన మ్యాజిక్ ఆకట్టుకుంది. ఆ పాఠశాల విద్యార్థులు వివిధ రకాల మ్యాజిక్ ఎక్విప్మెంట్లతో ప్రదర్శన నిర్వహించి ప్రత్యేకతను చాటుకున్నారు. మాణిక్ ప్రభు, బసవేశ్వర, శాంతినికేతన్, సెంట్ ఫ్రాన్సిస్, నారాయణ, మహేంద్ర ,షహీన్, గాంధీ మెమోరియల్, సంఘమిత్ర ,ఇండోస్ ,శాంతినికేతన్ , ఆదర్శ, వెంకటేశ్వర, ఆచార్య, డాక్టర్ ఆర్ ఎల్ ఆర్, బ్రిలియంట్ విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, ఎస్సే రైటింగ్‌లో ప్రతిభ చాటారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు సైన్స్ పరికరాల తయారీకి ప్రాధాన్యత ఇచ్చారు. మానవ అవయవాల పని తీరు, భూగర్భ జలాల వృద్ధి, శాస్త్ర సాంకేతిక లోపాల ద్వారా జరిగే పరిణామాల గురించి విద్యార్థులు నమూనాలను ప్రదర్శించారు.

ప్రత్యేక ఆకర్షణగా ఎన్‌సీసీ

ఝరాసంగం మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్‌సీసీ విద్యార్థులు వలంటీర్లుగా పని చేసి అందరి మన్ననలు పొందారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని చిన్నచెల్మెడ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు దూలప్ప కుమార్తె వివాహానికి అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఎంపీపీ శైలజ శివశంకర్, జడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, సీనియర్ నాయకులు శివశంకర్, ఎంపిటిసి మంద రాజశేఖర్, బోడపల్లి సర్పంచ్ బిందు రామకృష్ణ, మాజీ సర్పంచ్ వీరన్న, నాయకులు మొగ్దుంపల్లి గడ్డమీద వీరన్న రామకృష్ణ, ఒగ్గు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ నూతన కమిటీ నియామకం



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీలోని ఎన్ ఎస్ యు ఐ కమిటీ నియామకం జరిగిందని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి తెలిపారు. ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా సత్య సాయి సుబ్రహ్మణ్యం, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శివం కుమార్, జూనియర్ వైస్ ప్రెసిడెంట్ తారకేష్,సీనియర్ జర్నర్ సెక్రెటరీ మణికంఠ,జూనియర్ జనరల్ సెక్రెటరీ కిషోర్ నియామకం జరిగిందన్నారు.ఈ మేరకు బొల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగుర్ల జైపాల్ రెడ్డి చేతల మీదగా ఎన్ ఎస్ యు ఐ నియమాక పత్రం అందజేయడం జరిగినదన్నారు.నూతన కమిటీ కి జైపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



నవతెలంగాణ-జోగిపేట

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆదివారం అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట, సంగుపేట గ్రామాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వికసిత భారత్ సంకల్ప యాత్ర పేరుతో ఎల్ఈడి స్క్రీన్ పైన కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని అందోల్ ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 17 పథకాల గురించి స్క్రీన్ పైన పొందుపరిచి ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ యాత్ర ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ సౌజన్య, మెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి శుభాకాంక్షలు



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు సన్మానించారు. అందోల్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా పార్టీ కార్యాలయానికి రావడంతో శాలువా పూలమాలలు పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు.

జీపీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

- పాతవి కొనసాగిస్తారా? లేక మారుస్తారా?
- పల్లెపోరుపై అందరి దృష్టి
- సిట్టింగుల్లో ఆందోళన
- ఆశావహుల్లో టెన్షన్
- ఝరాసంగంలో 33 పంచాయతీలు, 288 వార్డులు



నవతెలంగాణ-ఝరాసంగం

అసెంబ్లీ ఎన్నికల తంతు ముగిసింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఇప్పుడంతా గ్రామాలలో ప్రధాన కూడళ్ల వద్ద, రచ్చబండల మీద ఒకటే మాట పంచాయతీ ఎన్నికలు... రిజర్వేషన్లు అని వినబడుతోంది. ప్రస్తుత ప్రభుత్వం మారిపోవడంతో రిజర్వేషన్లు పాతవే కొనసాగుతాయా? లేదా కొత్త రిజర్వేషన్లు వస్తాయా? అనే అంశంపై అటు సిట్టింగు సర్పంచులు, ఇటు ఆశావహుల్లో ఉత్కంఠగా మారింది. ఒకవేళ పాత రిజర్వేషన్లనే కొనసాగితే సిట్టింగులు మరోసారి ఎన్నికల్లో పోటీకి సన్నాహాలు చేపడుతున్నారు. కొత్త ప్రభుత్వంలో రిజర్వేషన్లు మారితే కొత్తవారికి పోటీ చేసేందుకు అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకువచ్చి రిజర్వేషన్లను 10 సంవత్సరాల పాటు కొనసాగించాలని చట్టం చేశారు. ఈ చట్టం ద్వారా 2019 సంవత్సరం నుండి 2024 ఫిబ్రవరిలో పద వి కాలం ముగియనుంది. టీఆర్ఎస్ ప్రభుత్వ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పుడు అంతా రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపైనే చర్చ కొనసాగుతోంది. ఇదివరకు చేసిన చట్టం ప్రకారం పదేళ్లపాటు అవే రిజర్వేషన్లు కొనసాగే అవకాశం ఉండగా.. కొత్త ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్ట సవరణ చేసే అవకాశం ఉంటుంది. ఒకవేళ చట్ట సవరణ చేసి కొత్తగా రిజర్వేషన్లు అమలు చేయాలని భావిస్తే మాత్రం పాతవి మారిపోయే ఆస్కారం ఉంటుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఒకవేళ అదే జరిగితే పాతవారికి పోటీ చేసేందుకు అనర్హులుగా మారే అవకాశం ఉంటుంది. కొత్తవారికి అవకాశం లభించేందుకు ఆస్కారం ఉంటుంది. పాత రిజర్వేషన్లనే కొనసాగిస్తే మాత్రం రెండోసారి పోటీకి అనేక మంది సిద్ధమవుతున్నారు. 2024 జనవరి 31తో పదవి కాలం ముగిపో వటం.. ఫిబ్రవరి 1తో కొత్త పాలకవర్గాలు కొలువు దీరాల్సి ఉంది. త్వరలోనే లోక్ సభ ఎన్నికలు కూడా జరగనుండడంతో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయా లేదా అనేది ఇప్పుడు గ్రామాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

పాలకవర్గమా.. అధికారుల పాలనా?

మండలంలో 28 పాత పంచాయతీలు ఉండగా, జిల్లాల పునర్విభజన అనంతరం నూతనంగా ఐదు గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు. దీంతో ప్రస్తుతం మండల వ్యాప్తంగా 33 గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. వీటి పరిధిలో 288 వార్డులు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో కులాలు, వాటి జనాభా ఆధారంగా రిజర్వేషన్లను ఎన్నికల సంఘం కేటాయిస్తుంది. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు గత ఐదు ఏళ్లకు ఒకసారి రిజర్వేషన్లు మారుస్తూ ఉండేవారు. 2014 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టానికి మార్పులు చేసి వాటిని పదేళ్లకు విధించారు. పొలాల వారిగా రిజర్వేషన్లు అమలు చేసిన మహిళలకు మాత్రం 50 శాతం కేటాయించాల్సి ఉంటుంది. బీసీ రిజర్వేషన్లు ఖరారు కాకపోవడం... లోక్ సభ ఎన్నికలు జరగనుండడంతో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తా రా లేదా అనే అనుమానాలున్నా యి. ఈసీ మాత్రం పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయా లని ఆదేశాలు జారీ చేసిన విష యం తెలిసిందే. మండల అధికా ర యంత్రాంగం పోలింగ్ కేంద్రా లు, ప్రిసైడింగ్ అధికారులు, రిట ర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బ ంది వివరాలను తీసుకుని సిద్ధం గా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్పంచ్, ఉప స ర్పంచ్‌ల వివరాలు, పోలింగ్ కేం ద్రాల సమాచారం, కులాల వారి గా జనాభా, బీసీ కుల గణన పెండింగ్‌లో ఉన్నాయని, వీటన్నిటిని జిల్లా అధికారులకు పంపించడం జరిగిందని అధికారులు వివరించారు.

ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంత్రికి ఘన సన్మానం



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహను ఆదివారం ఉమ్మడి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువా తలపాగతో ఘనంగా సన్మానించారు అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు జర్నలిస్టుల కుటుంబాలకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు ప్రత్యేక సంక్షేమ నిధులు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లస్కరి ఆంజనేయులు. ఉపాధ్యక్షులు అజ్మత్ .ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన కల్హేర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు నరసాని సుధాకర్ కుమార్తె వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి సిర్గాపూర్ మండల ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, కల్హేర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామ్ సింగ్, కుస్నాపూర్ సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ మండల వైస్ ఎంపీపీ అంజిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

- ఆత్మకూర్‌లో మెగా రక్తదాన శిబిరం







నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట మండలం ఆత్మకూర్ గ్రామంలో ఆత్మకూర్ బ్లడ్ డోనార్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని కొండాపూర్ సీఐ చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా రక్త దానం చేయడం అభినందనీయమన్నారు. 80 మందికిపైగా రక్తదానం చేయడం గొప్పకార్యమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, వార్డు సభ్యులు బాగన్న, మోహన్, గురురాజ్ స్వామి, కృష్ణ, గొంగ్లూరి సుభాష్, దర్జీ సుధాకర్, బింభాదర్ చారీ, ఆత్మకూర్ బ్లడ్ డోనార్స్ క్లబ్ నిర్వాహకులు తమ్మలి రవి, దుర్గరాజ్,రాజశేఖర్, గందే విజయ్,చరణ్ సింగ్, అనిల్ చారి, బస్వరాజ్, మహిపాల్, బుద్ధి సాగర్, శ్రీనివాస్ రెడ్డి, గుత్తే ప్రవీణ్, బేగరి బాలరాజ్,శ్రీకాంత్, గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు, డాక్టర్ లు , పీ హెచ్ సి వైద్య సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీతారెడ్డిని కలిసిన పీఆర్‌టీయూ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన వాకిటి సునీత లక్ష్మా రెడ్డిని ఆదివారం పీఆర్‌టీయూ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణానికి చెందిన పీఆర్‌టీయూ నాయకులు హైదరాబాద్‌లోని సునీతారెడ్డి నివాసానికి వెళ్లి ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు సామ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఎల్ కె చందర్, కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు స్వరూపారాణి, జిల్లా కార్యదర్శులు ధన్ సింగ్, సత్యనారాయణ, వెంకటస్వామి, శ్రీనివాస్, బీమ్లు, రాజు, ప్రసన్న కుమార్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ మెదక్

3

సోమవారం | 18 డిసెంబరు 2023 | www.navatelangana.com

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవ తెలంగాణ- గజ్వేల్ : 2001 - 2003 ఇంటర్మీడియట్ ఎం.పి.సి బ్యాచ్ విశ్వతేజ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మర్కుక్ దగ్గర్లో గల మైత్రీ గార్డెన్స్ ఫాంహౌస్‌లో 20సంవత్సరాల తర్వాత విద్యార్థులు కలుసుకుని అప్పటి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అందరూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితిలో నిలిచినందుకు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు . అందులో పోలీస్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధ్యాపకురాల్లు, పోస్టల్ డిపార్ట్మెంట్, వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగం, వ్యాపారంలో స్థిరపడ్డ విద్యార్థులు ఉన్నారు. విధ్యార్థులు ఇన్ని సంవత్సరాల తర్వాత గుర్తుపెట్టుకొని తమను ఆహ్వానించినందుకు అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు అప్పటి కళాశాల ప్రిన్సిపల్ గురురాజ్, వైస్ ప్రిన్సిపల్ వేణుగోపాల్ చారి, అధ్యాపక బృందం నర్సింహులు, రామచంద్రం, కన్నారెడ్డి, శ్రీధర్ రెడ్డిలకు మొక్కలను అందజేసి శాలువాతో సన్మానించారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-మెదక్

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు రెంజుకి షోటోకన్ కరాటే ఇండియ వ్యవస్థాపకులు సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ తెలిపారు. ఆదివారం మెదక్ పట్టణంలో రెంజుకి షోటోకన్ కరాటే ఇండియా వారు జాతీయస్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ జాతీయ స్థాయి కరాటే పోటీలకు తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. మెదక్ పట్టణానికి చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని 30 బంగారు,10 వెండి పథకాలతో ఓవరాల్ కరాటే ఛాంపియన్‌లుగా నిలిచారన్నారు. ఈ పోటీలలో బాలికల విభాగంలో తన్వి, సుమయ్య, సంజన, జయ శ్రీ, హిందూ, పృథ్వికా, సుహానిక, విధాత్రి, అక్షరశ్రీ హర్షిత, నిశ్విత, హరిణి, జయశ్రీ, సాన్విక, హన్విత, నిజజ్ఞ, మౌనిక, ప్రణవి, తణ్మయి, సాన్విక ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా బాలుర విభాగంలో శ్రీవర్ధన్, శ్రీరామ్, కార్తీక్, విక్రమ్ శ్రీరాజ్, రిత్విక్, శ్రీరామ్, ప్రణయ్, కనిష్క చారి, హానిష్క చారి, సచిన్, అక్షిత్, దేవకుమార్, శాంతి కుమార్, శ్రీరాజ్, స్వరూప్, మణి వర్ధన్ సహస్రవర్మ, భాను ప్రతిభ కనబరిచి విజయం సాధించారని తెలిపారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను రెంజుకి షోటోకన్ కరాటే ఇండియా వ్యవస్థాపకులు సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ దినకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వరంగల్‌కు చెందిన శరత్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు ఉచిత కంటి వైద్య సేవలు చేపట్టారు. పట్టణ ప్రజలు ఉచిత కంటి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, ఐలేని శంకర్ రెడ్డి, యండి అయూబ్, డాక్టర్ కొంకటి రవి, శరత్ కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనాధాశ్రమంలో పండ్లు పంపిణీ



నవ తెలంగాణ-నర్సాపూర్ : శివంపేట మండల జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం పీఎంజీ యువసేన ఆధ్వర్యంలో శివంపేట మండల పరిధిలోని దొంతి అనాధాశ్రమంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎంజి యువసేన సభ్యులు త్రినేష్ గౌడ్, అశోక్, ప్రసాద్, హరీ శ్యామ్, మల్లేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

అక్షింతల కులశాలతో శోభాయాత్ర



నవతెలంగాణ-సంగారెడ్డి

అయోధ్య భవ్య శ్రీ రామ మందిరంలో జనవరి 22వ తేదీన జరిగే విగ్రహ ప్రతిష్ట క్రతువులో మొట్టమొదటి అక్షింతలకు మాధవసదన్‌లో స్వామీజీలు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక సంజీవనీ హనుమాన్ ఆలయం వరకు అక్షింతల కులశాలతో శోభాయాత్రను జరిపి అంజనేయ స్వామికి విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్, దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి అంబిక శివయోగి, తంగెడుపల్లి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శివయోగి స్వామి, విశ్వానంద దత్తగిరి స్వామి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరినాథ్, ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రాంత సహ కార్యవాహ మల్లిఖార్జున్, ధర్మప్రసార్ తెలంగాణ ప్రాంత సహప్రముఖ్ సుభాష్ చందర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ గౌడ్, జిల్లా కార్యదర్శి ద్వారకా రవి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని కుందన వానిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ముక్కెర మొండయ్య కుమారుడు శ్రీదర్ యాదవ్, కావ్యల వివాహ రిసెప్షన్‌కు మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దినేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెసరి సాంబరాజు, బీఆర్ఎస్‌వి నాయకులు పరశురామ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నవ తెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఒక్కటి మాత్రమే కొత్తదన్నారు. ఆరోగ్యశ్రీ పథకం గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్నట్లు చెప్పడం సమంజసం కాదన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆరోగ్యశ్రీ ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా చేసిన అవినీతి అక్రమాలను బయటపెట్టాలని, మేటిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన లోసుగులను బయటకు తీయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పేపర్ లీకేజీ ఇతర అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో బీజేపీ ఓటు శాతం పెరిగిందన్నారు. 2024లో దేశంలో మోడీ ప్రభుత్వం తిరిగి రాబోతుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచి తదితర ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు కాలయాపన సరికాదు



నవ తెలంగాణ-మిరుదొడ్డి

దండోరా టీఎస్ సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జిగా ముత్యాల భూపాల్ మాదిగను నియమించారు. దండోరా టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాసు నాయకత్వంలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును కమిటీల పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని హామీ ఇచ్చి నేటి వరకు వర్గీకరణ బిల్లు పెట్టకుండా జాప్యం చేయడం సరి కాదన్నారు. గత నెల ఐదవ తేదిన హైదరాబాదుకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జింఖానా గ్రౌండ్‌లో లక్షలాదిమంది సభలో వర్గీకరణ బిల్లు ఊసెత్తకుండా మాదిగలను మాదిగ ఉపకులాలను మరోసారి మోసం చేశారన్నారు. ఇకనైనా మాదిగల పట్ల మొండి వైఖరిని విడనాడి ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సామాజిక వర్గానికి చెందిన ఎస్సి, ఎస్సి ఉప కులాలను చైతన్యం చేయడం కోసం వర్గీకరణ సాధన దిశగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు మాదిగలు మాదిగ ఉప కులాలకు అందే విధంగా అందించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, మాదిగ ఉప కులాల సంఘాల నాయకులు, విద్యార్థులు, విద్యావంతులు, విలేకరులు, ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమానికి సలహా సూచనలు అందించి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తామన్నారు.

దుమ్ము పొట్టుతో వాహనదారులకు ఇబ్బందులు

- హైవే రోడ్డుకు అనుకొని ఉన్న రైస్ మిల్లు
- రైస్ మిల్లు యజమానులపై తగు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నిజాంపేట

రైస్ మిల్లు నుంచి వచ్చే ఉనుకతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని వాహనదారులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌కు ఎదురుగా నేషనల్ హైవే రోడ్డు పక్కన గల శివ రైస్ మిల్లులో నుంచి ఉనుక రావడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారుల కళ్ళల్లో పడడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. గతంలో ఉనుక పొట్టు కళ్ళల్లో పడటంతో యాక్సిడెంట్లు జరిగాయని పలువురు వాపోతున్నారు. రైస్ మిల్లు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకున్నట్లయితే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందంటున్నారు. సంబంధిత అధికారులు రైస్ మిల్లు నిర్వాహకులపై తగు చర్యలు తీసుకొని ప్రహరి గోడ నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పరమ పవిత్రం.. ధనుర్మాసం

- ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు
- జనవరి 15వ తేదీతో ముగియనున్న ఉత్సవాలు
- భక్తులతో కిటకిటలాడుతున్న వైష్ణవ ఆలయాలు
- 23న వైకుంఠ ఏకాదశి పర్వదినం



నవతెలంగాణ-మెదక్

శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైన పరమ పవిత్ర ధనుర్మాసం ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంతో పాటు శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు జనవరి 15వ తేదీ వరకు జరుగనున్నాయి. భక్తులు వేకువజామునే ఆలయాలకు వచ్చి, ప్రత్యేక పూజలు చేశారు. భోగితో (15వ తేదీ) ఈ ఉత్సవాలు ముగియనున్నాయి. జనవరి 12, 14 తేదీల్లో శ్రీ గోదారంగునాథుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీ భాష్యం మధుసూదన్ చార్యులు, నరేంద్ర చార్యులు తెలిపారు. ఈ నెల 23 శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ తెలిపారు. ఆరాధనకు అత్యంత పవిత్రమైన ఈ మాసం సూర్యుడు ధనుస్సు నుంచి మకర రాశిలోకి ప్రవేశించే వరకూ అంటే భోగి పండుగ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సమయంలో గోదాదేవి చేసిన తిరుప్పావై వ్రతం చేయడం వల్ల శ్రీ మహావిష్ణువు, నిత్యం దీపారాధన వల్ల మహాలక్ష్మి కరుణా, కటాక్షాలు సిద్ధిస్తాయని నమ్మకం.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో అర్చకులు భాష్యం మధుసూదన్ చార్యులు, శ్రీ వెంకటేశ్వర ఆలయంలో నరేంద్ర చార్యులు వెకువ జామున స్వామి వార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నెల పాటు సుప్రభాతానికి బదులు తిరుప్పావై పఠనం చేస్తూ, అర్థాన్ని, ధనుర్మాసం ప్రత్యేకత, విశిష్టతను భక్తులకు వివరిస్తున్నారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే భోగి వరకు (సంక్రాంతి ముందు రోజు) ధనుర్మాసం కొనసాగుతుందని అర్చకులు తెలిపారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైనదంటున్నారు. ధనుర్మాసమంతా గోదాదేవి (ఆండాళ్) మార్గళి వ్రతం పేరుతో విష్ణు వ్రతం చేపట్టి స్వామి వారిని కీర్తిస్తారు. భూదేవి అవతారమైన ఆండాళ్ తల్లి రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై. ద్రావిడ భాషలో తిరు అంటే ప్రవిత్రమైన, పావై అంటే వ్రతం అని అర్థం. ఈ మాసంలో వైష్ణవ ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేయడం మంచిదని అర్చకులు చెబుతున్నారు. దాంతో వేకువ జామునే భక్తులు ఆలయాలకు చేరుకొని, స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దీంతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసం వెళ్లే రెండ్రోజుల ముందు శ్రీ గోదారంగనాథుల కళ్యాణాన్ని నిర్వహించి, స్వామివారి పల్లకీని ఊరేగిస్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

ఆలయ నిర్మాణ విరాళాల సేకరణలో అవకతవకలు

- సుమారు కోటి రూపాయల దుర్వినియోగం..?
- గుడిలోని ప్రైవేటు చిట్టీలు, విరాళాలకు లెక్కలు లేవు..?
- మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆరోపణలు



నవతెలంగాణ-రామాయంపేట

అయ్యప్ప దేవాలయ నిర్మాణ, నిధుల సేకరణ కోసం చేపట్టిన ప్రైవేటు చిట్టీలు, పట్టణంలో సేకరించిన విరాళాలలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకుగారి శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం ఆయన రామయంపేట పట్టణంలోని అయ్యప్ప దేవాలయం గేటు ముందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అయ్యప్ప దేవాలయ నిర్మాణం కోసం నిధుల సేకరణలో భాగంగా, దేవాలయం వద్ద ప్రైవేటు చిట్టీలు ఏర్పాటు చేశారన్నారు. వాటి ద్వారా వచ్చిన ఆదాయంతో గుడిని అభివృద్ధి పరచాలని, అలాగే దాతల సహకారం తీసుకోవాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఇదంతా ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధి పేరుతో ఏర్పాటు చేసిన ప్రైవేటు చిట్టీలు, విరాళాల ఆదాయ లెక్కలు, పది సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఎవరికి చెప్పడం లేదని తీవ్ర ఆరోపణలు చేశారు. సుమారు రూ.75 లక్షలు ఆలయానికి సంబంధించిన డబ్బులను వడ్డీ ఇస్తానని జితేందర్ గౌడ్ వద్ద ఉంచుకున్నారని ఆరోపించారు. అలాగే విరాళాలకు సంబంధించి మరో రూ.25 లక్షలు కూడా ఆయన వద్దనే ఉన్నాయన్నారు. విరాళాలు ఇచ్చిన వారి పేర్లు శిలాఫలకంపై వేస్తామని చెప్పి పది సంవత్సరాలు దాటినా, నేటికి వేయకుండా కాలయాపన చేయడంపై అనుమానాలు ఉన్నాయన్నారు. గతంలో కూడా బాలాజీ టెంపుల్‌కు సంబంధించిన భూముల విషయంలో కూడా మున్సిపల్ చైర్మెన్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్ గౌడ్ రామాయంపేట అయ్యప్ప దేవాలయంకు సంబంధించి కమిటీ నియమించి, లెక్కలన్నీ బయటపెట్టి తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని, ఈ విషయాన్ని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవుని నర్సింలు, పిట్ల ప్రకాష్‌తో పాటు పలువురు ఉన్నారు.

అంబరాన్నంటిన యునైటెడ్ క్రిస్మస్ వేడుకలు

- అలరించిన చిన్నారుల నృత్యాలు



నవతెలంగాణ-మెదక్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సీఎస్ఐ చర్చిలో ఆదివారం జరిగిన యునైటెడ్ క్రిస్మస్ పండుగ వేడుకలు అంబరాన్నంటాయి. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మెదక్ సీఎస్ఐ మహా దేవాలయం సంఘ సభ్యులు, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి, రెవ. డా. శాంతయ్య క్రీస్తు జనన సందేశాన్ని తెలియజేసి మానవాళి రక్షణకై క్రీస్తు ఈ లోకానికి వచ్చాడని తెలియజేశారు. ఆదివారం జరిగిన మొదటి ఆరాధనలో రెవ. డా. శాంతయ్య, రెండవ ఆరాధనలో రెవ. టి. శ్రీనివాస్ గురువులు ప్రసంగించారు. ఈ ఆరాధనలో గురువులు, కోశాధికారి గంట సంపత్, పాస్టరేట్బోవార్డ్ ఫ్రాంక్ జాన్సన్, నోబుల్సన్, కమిటీ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-నిజాంపేట

గత వారం రోజుల క్రితం మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తమ్ముడు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని మాజీ మంత్రి హరీష్ రావు ఆదివారం నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలోని కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి అనిల్ కుమార్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, నిజాంపేట మండల బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, నిజాంపేట ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, తిరుమల స్వామి, ఆలయ కమిటీ చైర్మెన్ ఆకుల మహేష్, కల్వకుంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రజాక్ పల్లి మాజీ సర్పంచ్ నారాగౌడ్, వెంకట్ స్వామి గౌడ్, నగరం సర్పంచ్ గేమ్‌సింగ్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు, డీఏ పెంపుపై హర్షం



నవతెలంగాణ-వెల్దుర్తి

సీపీఎస్ రద్దు, డీఎ పెంపుపై ఎస్‌జిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికల వెంకటేశం హర్షం ప్రకటించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా సమైక్య పాలన కంటే కూడా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎన్నో కష్టాలు నష్టాలు చూశారన్నారు. అసెంబ్లీ, మండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ చిరకాల కోరిక అయిన సీపీఎస్ రద్దును ప్రకటించడం, పెండింగ్ డిఏలు విడుదల చేస్తామని, పిఆర్సి ప్రకటించి అమలు చేస్తామని చెప్పడం శుభసూచకమని హర్షం వ్యక్తం చేశారు. నిజానికి తెలంగాణ ప్రజలకు ఇప్పుడే స్వేచ్ఛ లభించినట్లు కనిపిస్తుందన్నారు. నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమస్యలు అన్ని పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జింక అశోక్ మాట్లాడుతూ రెండు లక్షల మంది ఉపాధ్యాయులు ఉద్యోగుల కోరికైన సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం ఎస్‌జి టియు మెదక్ జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాథమిక విద్య ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కారం చేయాలని, 317 సమస్యలు పరిష్కరించాలని వేసవి సెలవుల్లో వరకు బదిలీలు పదోన్నతులు చేపట్టాలని కోరారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కింది



నవ తెలంగాణ-గజ్వేల్

పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. సంక్షేమ పథకాలు పేదల దరికి చేరినట్లు ఆమె చెప్పారు. కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, రైతు బీమా, రైతు బీమా, కెసిఆర్ కిట్టు ఆసరా పింఛన్లు తదితర సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదన్నారు. ఆరో వార్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు కొన్ని పనులు చేపట్టామని ఆమె చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా వార్డులో ఉంటూ వారి సమస్యలను తన స్థాయిలో పరిష్కారం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. తన పరిధిలో ఉన్న సమస్యలను మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకుపోయి కొంతవరకు పరిష్కరించినట్లు ఆమె చెప్పారు.

అన్ని రంగాల్లో వార్డు అభివృద్ధికి కృషి



నవ తెలంగాణ- గజ్వేల్

అన్ని రంగాల్లో మూడో వార్డును అభివృద్ధి చేస్తున్నట్లు కౌన్సిలర్ మరకంటి వరలక్ష్మి కనకయ్య అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్లు, మురికి కాలలు కొంతవరకు అండర్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కృషితో వార్డులో పనులు జరిగాయన్నారు. వార్డు ప్రజలు అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సాధ్యమైనంత అభివృద్ధిని చేసినట్లు అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు ప్రజల కు అందించినట్లు ఆమె తెలిపారు. సీఎంఆర్‌ఎఫ్ ఎంతో మందికి వరంగా మారిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వార్డులో ఏ సమస్యలు ఉన్నా తక్షణమే స్పందిస్తున్నామన్నారు. వార్డులో సీసీ రోడ్ల పనులు కొనసాగుతున్నాయన్నారు.

అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ నాలుగో వార్డ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వార్డులో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. వార్డు ప్రజలు అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు ఇవ్వడం వల్ల గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు అభివృద్ధి జరిగిందన్నారు. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ అభివృద్ధి జరుగుతుందన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి తన వార్డు అభివృద్ధికి కృషి చేశారన్నారు. కొంతవరకు అండర్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, ఇంకా అవసరం ఉన్నాయన్నారు. రానున్న కాలంలో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ఆమె చెప్పారు.

రేపు క్రికెట్ టోర్నీ ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో బెజ్జంకి క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న క్రికెట్ టోర్నీని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించనున్నట్టు నిర్వహకుడు జేరిపోతుల మధు తెలిపారు. ఆదివారం మానసా దేవి ఆలయం వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మార్యాదపూర్వకంగా కలిసి క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవానికి ఆహ్వానించినట్టు జేరిపోతుల మధు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు మధు సూదన్ రెడ్డి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అమృత గార్డెన్‌లో సినిమా షూటింగ్



నవతెలంగాణ-గజ్వేల్

శ్రీ సాయి మహేంద్రా క్రియేషన్స్ బ్యానర్‌పై మాస సాయి కృష్ణ స్వీయ దర్శకత్వంలో సదాశివుని శ్రీను (ఎస్ ఎస్ పట్నాయక్) కథ మాటలు స్క్రీన్ ప్లే రచయితగా ప్రొడక్షన్ నెంబర్ వన్ చిత్రం ఇటీవల ప్రజ్ఞాపూర్‌లోని అమృత గార్డెన్స్‌లో శరవేగంగా చిత్రీకరిస్తున్నారు. కస్ప ఆదిత్య, మల్టీ స్టార్ విజయ్, ఎస్ ఎస్ పట్నాయక్ హీరోలుగా, దీపిక, రేవతి, లక్ష్మీ ప్రసన్న హీరోయిన్స్‌గా మాస సాయికృష్ణ, దుర్గా రెడ్డి, పూజారి లక్ష్మణరావు, లక్కీ, ప్రధాన పాత్రధారులుగా ఈ చిత్రానికి ఛాయాగ్రహణం దుర్గ, పోస్ట్ ప్రొడక్షన్ దాము, మేకప్ నాగేశ్వరరావు పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రజ్ఞా పూర్ కు చెందిన బండారు రాం ప్రసాద్ హౌజ్ వారి అమృతా గార్డెన్ లలో కొన్ని సీన్స్ తీసుకుంటున్నారు. గజ్వేల్ నియోజక వర్గంలోని కొన్ని పరిసరాల్లో కొంత షూటింగ్ చేశారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్: నారాయణఖేడ్ మండలంలోని టీఆర్ఎస్ ఎంపీటీసీలు తుర్కపల్లి అశోక్‌రెడ్డి, పైడిపల్లి స్వప్న సురేష్ ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ తనయులు రమేష్ చౌహన్, పెద్దలు మల్లేష్ యాదవ్, గోవిందా రాథోడ్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనుల్లో జాప్యం

- 2023 జనవరి 2న వంద పాఠశాలల్లో ప్రారంభించాలని చెప్పిన మాజీ మంత్రి
- నేటికీ మొదటి విడత 343 పాఠశాలలకు 59 పాఠశాలల్లో మాత్రమే పూర్తి
- ప్రస్తుత ప్రభుత్వం పనులపై దృష్టి సారించేనా?



నవతెలంగాణ - సిద్దిపేట

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని మన ఊరు మనబడి, మన బస్తీ మనబడి పథకాన్ని గత పాలకులు తెచ్చారు. జిల్లావ్యాప్తంగా 976 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 343 పాఠశాలలను మొదటి విడత మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఎంపిక చేశారు. అందులో 2023 జనవరి 2న జిల్లాలో వంద పాఠశాలల్లో పనులు ప్రారంభించాలని నాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. నేటి వరకు జిల్లాలో కేవలం 59 పాఠశాలల్లో మన ఊరు మనబడి పనులు అన్ని పూర్తయి ప్రారంభోత్సవం చేశారు. రూ.30 లక్షలకుపైగా ఖర్చు అయ్యే పాఠశాలలు వంద గుర్తించారు. 97 పాఠశాలల్లో పనులు ప్రారంభించారు. ఇంకా 3 పాఠశాలలో పనులు ప్రారంభం కాలేదు. రూ.30 లక్షల లోపు 243 పాఠశాలలను గుర్తించారు. ఇందులో 241 పాఠశాలల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఇంకా 2 పాఠశాలలో పనులు ప్రారంభం కాలేదు. జిల్లాలో వివిధ పనుల కోసం ప్రాజెక్టు అంచనా విలువ రూ.42 కోట్లు. ఇప్పటివరకు రూ.11 కోట్లు మాత్రమే విడుదలై పనులు కొనసాగుతున్నాయి. 59 పాఠశాలల్లో మన ఊరు మనబడి పనులు పూర్త యి ప్రారంభోత్సవం చేశారు. విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మన ఊరు మనబడి పనులు

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో మంచి వాతావరణంలో విద్యను బోధించడానికి మన ఊరు మనబడి పథకాన్ని అమలులోకి తెచ్చారు. ఎంపికైన పాఠశాలల్లో మంచినీటి వసతి, ఎలక్ట్రిసిటీ, మేజర్ మైనర్ (కిటికీలు, డోర్లు, స్లాప్, ఫ్లోర్) రిపేర్లు, అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్, రంగులు వేయడం వంటి పనులను చేస్తారు. ప్రాథమిక పాఠశాలలో ఎన్ఆర్ఈజీఎస్ కిందా చేసే పనుల్లో మరుగుదొడ్లు, కిచెన్ షేడ్, ప్రహరీ నిర్మిస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మనబడి కింద ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, సౌకర్యాలు కల్పించాలని పథకాన్ని రూపొందించింది. ప్రస్తుతం ప్రభుత్వం మారింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని యథావిధిగా కొనసాగిస్తుందా? ఇందులో ఏమైనా మార్పులు చేర్పులు చేస్తారా? అని ప్రస్తుతం చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిగిలిన పనులను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎల్లమ్మ గుడి నిర్మాణానికి వైస్ ఎంపీపీ భూమిపూజ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవన ప్రాంగణంలో ఎల్లమ్మ గుడి నిర్మాణానికి వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం దంపతులు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో తన సొంత ఖర్చులతో ఎల్లమ్మ గుడి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎల్లమ్మ గుడి నిర్మిస్తున్న వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం దంపతులను, సహకరిస్తున్న సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్‌లను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, వార్డు సభ్యులు ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, పాల్గొన్నారు

వల్లంపట్లలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో సీసీరోడ్డు పనులను సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో గ్రామపంచాయతీ నిధుల నుంచి సీసీరోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

రంగనాయకసాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలి

- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ



నవతెలంగాణ-సిద్దిపేట: సిద్దిపేట జిల్లా రైతంగానికి యాసంగి పంటకు నీళ్ల అందిచాలని, అందుకు అవసరమగు నీటిని మిడ్‌మానెరు నుండి రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మూడు సంవత్సరాలుగా జిల్లాలోని భూములకు రంగనాయక సాగర్ ద్వారా సాగునీరు అందించినట్లు తెలిపారు. ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో యాసంగి పంటకు సరిపోయే నీరు రిజర్వాయర్‌లో లేక రైతాంగం ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. యాసంగికి నీళ్ల అందించాలంటే మూడు టీఎంసీల నీళ్ల అవసరమన్నారు. ప్రస్తుతం రంగనాయక సాగర్ రిజర్వాయర్‌లో 1.50 టీఎంసీల నీళ్ల మాత్రమే ఉందని తెలిపారు. రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని వెంటనే మిడ్‌మానేరు నుండి 1.50 టీఎంసీల నీళ్ల రంగనాయక సాగర్‌లోకి వచ్చే విధంగా పంపింగ్ చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించాలని కోరారు.

జిల్లా స్థాయి యువజనోత్సవాలకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లా స్థాయి యువజనోత్సవాలను వినియోగించుకోవాలని జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. బృందం, వ్యక్తిగత విభాగాల్లో జానపద నృత్యం, జానపద గీతం అంశాల్లో వేర్వేరుగా ప్రదర్శన, కథా రచన, పోస్టర్ మేకింగ్, ప్రకటన (డిక్లమేషన్), ఫొటోగ్రఫీ అంశాలు ఉంటాయన్నారు. 15-29 ఏళ్ల వయసున్న యువతీయువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఇందుకు ఆధార్ ప్రతి, వయసు నిర్ధారణకు పదో తరగతి మెమో, జనన ధ్రువీకరణ పత్రం, మూడు పాస్పోర్టు సైజు ఫొటోలతోసహా దరఖాస్తులను సబ్మిట్ చేయాలన్నారు. సిద్దిపేటలోని జిల్లా యువజన క్రీడల కార్యా లయంలో ఈనెల 20వ తేదీలోపు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు నంబరు 77805 77861లో సంప్రదించాలని కోరారు.

రజక సంఘం యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ పట్టణంలోని మడేలేశ్వర ఆలయ ఆవరణంలో రజక సంఘం యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా రజక యూత్ సంఘం అధ్యక్షులు గా అధ్యక్షుడు పున్న రవీందర్, ఉపాధ్యక్షుడిగా బసవరాజు కన్నయ్య ప్రధాన కార్యదర్శిగా పున్న రమేష్, కోశాధికారిగా పున్న రమేష్, సహాయ కార్యదర్శిగా పున్న శ్రీనివాస్, సలహాదారుడుగా ఉల్లెందుల సంపత్, ప్రచార కార్యదర్శిగా నేరెళ్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా పున్న శంకర్, పున్న లింగమూర్తి, బసవరాజు నాగరాజు, పున్న చందు, సంఘ అంజి, నాగరాజు, సందీప్ లను ఎన్నుకున్నారు. కౌన్సిలర్ పున్న సది ,పున్న శంకర్, పున్న సంపత్, పున్న లక్ష్మణ్, కొలిపాక రాజు, కొలిపాక రాజేష్, పున్న రమేష్, దుడ్డేల శ్రీనివాస్, వర్కోలు శ్రీనాథ్, చేర్యాల రాజు, జాలిగం రాజు, కొలిపాక నరేష్, జాలియం కుమార్, పున్న మందిర్, రజక సంఘం యూత్ నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుంటుబాలకు ఆర్థిక సాయం







నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన నీల యాదవ్వ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. చెక్కలి రాములు, నీల యాదయ్య, నీల పోచయ్య, ఆంజనేయులు, జుట్టు సుధాకర్, మేకల శ్రీనివాస్, బోయిని లక్ష్మణ్, రమేష్, బాలస్వామి, కనకయ్య తదితరులున్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చిన్న బోయిని వర్దయ్య ఇటీవల మృతి చెందాడు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పాములపర్తి గ్రామ యూత్ అధ్యక్షుడు మురళి, చెక్కల నర్సింలు, చిన్న బోయిని మల్లేష్, మహేష్, తదితరులున్నారు.

నవతెలంగాణ- కొమురవెల్లి

మండలంలోని గురువన్నపేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నలుగురు మృతుల కుటుంబాలను ఆదివారం జనగామ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు రాకేష్ రెడ్డి నాయకులు మహదేవుని శ్రీనివాస్‌తో కలిసి పరామర్శించారు. నాలుగు కుటుంబాలకు ఒక్కోక్క కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సనాది భాస్కర్, వల్లద్రి అంజిరెడ్డి, మేడికుంట శ్రీనివాస్, చంద్రం పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

- కానిస్టేబుల్ కుటుంబం మృతి కలిచివేసింది
- మాజీ మంత్రి హరీశ్‌రావు





నవతెలంగాణ-చిన్నకోడూరు

ఇటీవల ఏఆర్ కానిస్టేబుల్, సిద్దిపేట జిల్లా కలెక్టర్ గన్ మెన్ నరేష్ కుటుంబ సభ్యులతో కల్సి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం రామునిపట్ల గ్రామంలో నరేష్ తల్లి తండ్రులను, కుటుంబ సభ్యులను హరీశ్‌రావు పరామర్శించి ఓదార్చారు. ఈ సంఘటన తీవ్రంగా కలిచివేసిందన్నారు. అధైర్యపడొద్దని అండగా ఉంటానన్నారు. చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గుర్రం రాజి రెడ్డి కుమారుడు గుర్రం భాను ఇటీవల మృతి చెందారు. హరీశ్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు.

బాధపడొద్దు ఆదుకుంటాం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పీచర భాగ్యలక్ష్మి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదివారం పరామర్శించారు. అధైర్య పడుద్దని ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చందర్రావు, మండల ఉపాధ్యక్షులు యాదయ్య, సర్పంచ్ దేవయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అమలు చేస్తుంది



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు అజ్గర్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, ఆరు గ్యారంటీలలో ఇప్పటికే రెండు అమలు చేసినట్లు 100 రోజుల్లో ఆరు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణానికి మంచి స్పందన వస్తుందన్నారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. పెన్షన్ రూ.4 వేలకు పెంచనున్నట్లు చెప్పారు. గ్యాస్ రూ. 500 అందిస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500 అందిస్తామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లస్కరి ఆంజనేయులు



నవతెలంగాణ-పుల్కల్

ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పని చేస్తానని పుల్కల్ ఉమ్మడి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లస్కరి ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఉమ్మడి మండల ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లస్కరి ఆంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో 15 మంది జర్నలిస్టులు ఆయా దినపత్రికల్లో గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్నా నేటి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఒక్కరికి రాకపోవడం దురదృష్టకరమన్నారు. రాత్రింబగళ్లు విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మెరుగైన వైద్యం కోసం హెల్త్ కార్డులు ఇతర సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టు కుటుంబానికి వచ్చే విధంగా అధికారుల దృష్టికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తామన్నారు. ప్రెస్‌క్లబ్‌ను విచ్ఛిన్నం చేసేందుకు కొన్ని దుష్టశక్తులు అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఉమ్మడి ప్రెస్ క్లబ్‌ను ఎవరూ విడగొట్టలేరన్నారు. సంఘం సభ్యులు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లస్కరి .ఆంజనేయులు ఉపాధ్యక్షులు. అజ్మత్ సభ్యులు. శివరత్నం .శ్రీనివాస్ .మల్లేశం .సాదక్ అలీ. దినేష్ నాయక్ .మున్వర్. షాకీర్ .సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజల్లో అందేలా చూడాలి

- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పలు పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చూడాలని ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచించినట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. శ్రీధర్ బాబును సిద్దిపేటలోని మినర్వ హోటల్లో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన పథకాలను అమలు చేస్తామని ప్రజల్లోకి వెళ్లి వివరించాలని సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారధులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడూరు శ్రీనివాస్ గౌడ్, దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరి, గయాజుద్దీన్, రషద్, వంగరి నాగరాజు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అమీన్‌పూర్ అభివృద్ధి



- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-అమీన్ పూర్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన విజయానికి సంపూర్ణ సహకారం అందించిన అమీన్‌పూర్ మున్సిపల్ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఆదివారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్ట సమీపంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాటా రాజేష్ గౌడ్ దంపతులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్ చెరు

విద్యార్థి దశ నుంచే క్రీడలను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని, క్రీడల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో కేబీఎన్ యంగ్ స్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడా రంగం అభివృద్ధికి పెద్ద పీట వేయ డంతో పాటు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు పటాన్ చెరు, అమీన్పూర్, జిన్నా రంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తె లిపారు. రాష్ట్ర జాతీయ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తున్నా మని తెలిపారు. వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కలెక్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు

కేంద్ర ప్రభుత్వం గ్రామాలలోని తెల్ల రేషన్ కార్డుదారులకు ఉజ్వల్ యోజన పథకం కింద ఉచితంగా గ్యాస్ కలెక్షన్ అందిస్తున్నట్లు మద్దూరు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ ఎండి కమాలోద్దీన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల్ యోజన పథకానికి తెల్ల రేషన్ కార్డు ఉండి, గ్యాస్ కలెక్షన్ ఇంతకుముందు తీసుకోకుండా ఉన్న ప్రతి ఒక్కరు ఉచిత గ్యాస్ కలెక్షన్‌కు అర్హులని తెలిపారు. ఉచిత గ్యాస్ కలెక్షన్ పొందేందుకు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, రెండు ఫొటోలు తీసుకొని మద్దూరు మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ కార్యాలయానికి రావాలని కోరారు

రేపు జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడలు



నవతెలంగాణ జహీరాబాద్: ఈ నెల 19వ తేదీ న జిల్లా కేంద్రం సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడలు అంధులు, శారీరక వికలాంగులు, బధిరులు, మానసిక వైకల్యం గల దివ్యాంగులు జూనియర్స్ 10 నుండి 17 సంవత్సరాలలోపు బాలురు, బాలికలకు, సీనియర్స్ 17 నుండి 35 సంవత్సరాలలోపు మహిళలు పురుషులు వేరువేరు పరుగు పందెములు షాట్ పుట్ వీల్ చైర్ రేస్ చెస్ క్యారం ఆట పోటీలు నిర్వహించనున్నారు. ఆసక్తి గలవారు జహీరాబాద్ నియో జకవర్గ వికలాంగులు పాల్గొని దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు. క్రీడాలలో గెలుపొందిన వారికి ప్రపంచ వికలాంగుల దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తారని జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు కొనింటి నర్సింలు కోరారు.